Regd. No. H. 18.    విడిప్రతి 0-30 పై.    శుక్రవారం 12-3-71

విజేతలకు
మధ్యంతర ఎన్నికల సంగ్రామంలో
నిర్విరామకృషితో గెలుపొందిన
అభ్యర్థులకు
మా శుభాకాంక్షలు
సిటీ డ్రెస్ హౌం
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోన్ : 444.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 43    సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి    సంచిక 10

14-3-71 ఆదివారమునుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
(ఉదయం ఆటతో ప్రారంభం)
THE BOSTON
STANGLER
13 హత్యల హంతకుడు
అతిభయంకర కలర్ చిత్రం

# 72 మీద నమ్మకంలేని ముఖ్యమంత్రి!

## ఇందిరమ్మ గాలిలోనే వెంటనే తన గండమూ గడిపేసు కోవాలని బ్రహ్మానందరెడ్డిగారు నిర్ణయించుకున్నారట!

చితికిపోయిన సిండికేట్ పైకి లేవకముందే మరొకదెబ్బ కొట్టదలచు కున్నాడు ముఖ్యమంత్రి. గతవారం మా హైదరాబాదు విలేఖరి వూహించనే వూహించాడు; పార్లమెంటుకు 25 స్థానాలు లభిస్తే, బ్రహ్మానందరెడ్డిగారు శాసనసభకుకూడా వెంటనే ఎన్నికలు జరిపేసి, ఇందిరమ్మ గాలిలోనే తన గండమూ గడుపుకో చూస్తున్నాడని వ్రాశాడు. పార్లమెంటుకు 25 స్థానాలు కాదు, ఇంకా ఎక్కువే రానేవచ్చాయి; ముఖ్యమంత్రి మధ్యంతర ఎన్నికల నిర్ణయం చేయనూచేశాడు.

నిన్న ప్రారంభమైన శాసనసభ బడ్జెట్ సమావేశం పూర్తికాగానే ఎన్నికల ప్రకటన జరగవచ్చునని, బహుశా మే ప్రాంతంలో వుండవచ్చునని తెలుస్తున్నది. మధ్యంతర ఎన్నికల విషయం చర్చించడానికి 14 తేది ఒక సమావేశాన్నికూడా ముఖ్యమంత్రిగారు ఏర్పాటుచేశారట.

అలస్యమైతే ప్రమాదమని డి.ఎం.కె. వాళ్ళు పార్లమెంటు ఎన్నికలతోటే శాసన సభ ఎన్నికలు జరిపేసుకోగా; ఆంధ్ర ముఖ్యమంత్రిమాత్రం గాలివాటాన్నిచూచి జరుపుకుందామనుకున్నారు. గాలి చాల అనుకూలంగా వున్నదికాబట్టి, ఇప్పుడు బయటకు వస్తున్నాడు! అఖరుకు 1972 మీద ఎవ్వరికి నమ్మకం లేకుండాపోయింది. వెలుగుండగానే ఇల్లు చక్క బెట్టుకుందామనే ధోరణికి దిగారు. కడకు ఇందిరమ్మ పేరు చెప్పుకుని ప్రతికాల్సిన దుర్గతికి దిగ జారారు మహానాయకులంతా! శోచనీయ మైన విషయం ఇది.

బ్రహ్మానందరెడ్డిగారు ఎందుకైనా మంచి దని చాలరోజులనుండి ఈ ప్రయత్నంలో వున్నట్లుంది. ఏ క్షణంలోనైనా ఎన్నికలను ఎదుర్కొనుటకు తగిన స్తోమతను సమ సమకూర్చుకున్నాడు. కోటి రూపాయలకు మించిన నిధి చేకూర్చుకున్నారని విషయ యజ్ఞులమాట. ఎవరెవరివద్ద ఎంతెంత మొత్తాలు గుప్తపరచబడివుండేది, ఏఏ వర్గాలనుండి ఎంతెంత వసూలుచేసింది రాష్ట్రంలో బహిరంగంగానేచెప్పుకొంటున్న మాటే. ఇప్పుడు రెండు విధాలుగా పరిస్థితులు అనుకూలించాయి. ఇందిరాగాంధీపేరు చెబితే చీకురుపుల్లకూడా గెలుస్తుందనే నమ్మకం ఒకటి. పార్లమెంటు ఎన్నికల్లో సిండికేట్ నామరూపాలులేకుండా పోయిం



దనేది రెండవది. దెబ్బమీదదెబ్బ కొట్టటం

—కొరవ 7 వ పేజీలో

# శ్రీ శ్రీనివాస ఫైనాన్స్ కార్పొరేషన్

ట్రంకురోడ్డు - నెల్లూరు.    Phone No. 534, 138, 78

గెలవండి    అదృష్టము అందరి సొత్తు    వెంటనే చేరండి

## లాభసాటి పొదుపు పథకము 12-3-71 తేదినుంచి మొదలు

1500 మంది సభ్యులుగల యీ స్కీములో ప్రతిఒక్క సభ్యుడు ఒకేదఫా రూ 200 లు, మాత్రమే చెల్లించిన చాలును.

ఈ స్కీములో 335 బహుమతులు - 10 కాన్సొలేషన్ బహుమతులు

ఈ దిగువ కనపరచినవిధముగా యివ్వబడును. ఈ స్కీములో బహుమతులు రానివారు, కాన్సొలేషన్ బహుమతులు వచ్చినవారు 60 మాసములపిదప

రూ. 50 బోనసుతోసహా రూ. 250 లు పొందగలరు.

మొదటినెలలో 40 గొప్పబహుమతులు

1-వ బహుమతి రూ. 15,116 లు, 2-వ బహుమతి రూ. 10,116 లు. 3-వ బహుమతి రూ. 5,000 లు
4-వ బహుమతి రూ. 2,000 లు 5-వ బహుమతి రూ. 1,000 లు.

6-వ బహుమతినుంచి 40 వ బహుమతివరకు (అనగా 35 బహుమతులు) ఒక్కొక్క బహుమతి రూ 300 లు. 10 కాన్సొలేషన్ బహుమతులు. ఒక్కొక్కటి రూ. 116. రెండవనెలనుంచి 60 వ నెలవరకు ప్రతిఒక్క నెలలో 5 బహుమతులు (ఒక్కొక్కరికి రూ 300 లు)
ప్రథమ 'డ్రా' తేది త్వరలో ప్రకటింపబడును. ఈ అవకాశమును అందరు వినియోగించుకొండి.

భాగస్థులు

*1. చిన్ని చినసుబ్బరాయుడుశెట్టి, 2. రాయవరపు శంకరయ్యశెట్టి, 3. వత్తి నరసింహులుశెట్టి, 4. వాకాటి పెంచలశెట్టి, 5 వల్లపూటి రామకృష్ణయ్యశెట్టి, 6. చిన్ని సుబ్బరాయుడుశెట్టి, 7. M. L. నరసింహం s/o మద్దాళి సుబ్బరాయుడుశెట్టి, 8. దుగ్గిశెట్టి భాస్కర్ s/o డి. వి. రమణయ్య (చార్టర్డ్ అకౌంటెంటు), 9. వనుమర్తి వెంకటసుబ్బయ్యశెట్టి s/o వనుమర్తి సుబ్బారావు.*

